సాక్షి చిత్తూరు

శుక్రవారం । 28 । ఏప్రిల్ । 2023



హత్య కేసులో ప్రియుడి అరెస్టు

బ్యూటీపియన్ హత్య కేసులో ఆమె ప్రియుడిని పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీలు బాబుప్రసాద్, శ్రీనివాసమూర్తి మీడియాకు వివరించారు. -8లో



మానవత్వాన్ని చాటుకున్న మంత్రి

మంత్రి పెద్దిరెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స చేయించి ఆస్పత్రికి తరలించారు. -8లో

	గరిష్ఠం	కనిష్ఠం
చిత్తూరు	37	24
తిరుపతి	38	26
తిరుమల	33	21
గూడూరు	38	27
నగరి	38	26

న్యూస్‌రీల్

మే నుంచి రాగులు పంపిణీ

చిత్తూరు రూరల్: రేషన్‌షాపుల ద్వారా మే నెల నుంచి రాగులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ మోహన్‌బాబు తెలిపారు. ఈ మేరకు జిల్లాకు 3,180 టన్నుల రాగులను కేటాయించినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా 5.03 లక్షల కార్డులు ఉంటే, వచ్చే నెల నుంచి ప్రతి కార్డుదారుడికి 1 నుంచి 3 కేజీల వరకు రాగులు ఇస్తామని, కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

రవాణాశాఖ సేవలను మెరుగుపరుస్తాం



డీటీసీ నిరంజన్‌రెడ్డి

చిత్తూరు రూరల్: జిల్లా రవాణాశాఖ సేవలను మరింత మెరుగుపరుస్తామని డీటీసీ నిరంజన్ రెడ్డి అన్నారు. నగరంలోని తన కార్యాలయంలో గురువారం ఆయన రవాణా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. డీటీసీ మాట్లాడుతూ, రవాణా సేవల్లోని దళారీ వ్యవస్థకు చెక్ పెడతామన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని స్లాట్ ప్రకారం ఎల్ఎల్ఆర్, డీఎల్, రెన్యూవల్, తదితర పనులను పూర్తి చేసుకోవచ్చని చెప్పారు. గతంలో రవాణాశాఖకు సంబంధించిన పనులకు ప్రజలు దళారులను ఆశ్రయించేవారని చెప్పారు. దీనికి చెక్ పెట్టి పారదర్శకంగా సేవలు అందేలా చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా జిల్లా కేంద్రంలో ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. తద్వారా ఎటువంటి అవకతవకలకు తావులేదని చెప్పారు. వాహనాలకు సంబంధించిన ఎఫ్‌సీ, ట్రాన్స్‌ఫర్ టాక్స్ చెల్లింపులు, కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు వంటి సేవను ప్రజలు నేరుగా ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రతి సోమవారం డీటీసీ, కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రవాణాశాఖ సేవలకు సంబంధించి ఎటువంటి సమస్యలున్నా ప్రజలు నేరుగా తనను సంప్రదించవచ్చునని ఆయన వివరించారు.

నవోదయ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



డీఈవో విజయేంద్రరావు

చిత్తూరు కలెక్టరేట్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో ఈ నెల 29న నిర్వహించనున్న నవోదయ ప్రవేశ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని డీఈవో విజయేంద్రరావు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని పీసీఆర్ పాఠశాలలో గురువారం నవోదయ ప్రిన్సిపల్ పద్మావతి అధ్యక్షతన చీఫ్, పరీక్షల అబ్జర్వర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌కు తప్ప ఇంకెవ్వరికీ సెల్‌ఫోన్‌లు అనుమతి లేదన్నారు. ఈ పరీక్షలకు 5,126 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను లోనికి అనుమతించాలని సూచించారు. పరీక్ష 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు డీఈవో తెలిపారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ పీడీ నాగశైలజ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులు 22, మినీ కార్యకర్త 10, హెల్పర్ 55 మొత్తం 87 పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆ పోస్టుల భర్తీకి సంబంధిత సీడీపీవో కార్యాలయాల్లో ఈ నెల 29వ తేదీ నుంచి మే 13వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు సంబంధిత సీడీపీవోలను సంప్రదించాలని చెప్పారు.

పక్కాగా అక్రెడిటేషన్‌ల మంజూరు

చిత్తూరు కలెక్టరేట్ : జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను పక్కాగా చేపట్టాలని కలెక్టర్ షణ్మోహన్ ఐఅండ్‌పీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ 2023–24 సంవత్సరానికి సంబంధించి జర్నలిస్టులకు అక్రెడిటేషన్ మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిబంధనల జీవో విడుదల చేసిందన్నారు. ఆ ఉత్తర్వుల మేరకు ఈ నెల 28వ తేదీ నుంచి www.ipr.ap.gov.in వెబ్‌సైట్‌లో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆయా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు సంబంధిత వివరాలతోపాటు, యాజమాన్యాల సిఫార్సు లేఖ, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ఇతర డాక్యుమెంట్లు పీడీఎఫ్ ఫార్మెట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు.

ప్రయాణం.. ప్రశాంతం

మండే ఎండల్లో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను సౌకర్యవంతంగా శ్రీవారి చెంతకు చేర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆర్టీసీకి దిక్సూచి కానుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రయాణికులకు మెరుగైన వసతులు అందించాలన్న లక్ష్యంతో అలిపిరి డిపో కేంద్రంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత ఏడాది సెప్టెంబర్ 27న విద్యుత్ బస్సులను లాంఛనంగా ప్రారంభించారు. మన అవసరాలకు ఈ బస్సులు చక్కగా సరిపోతాయని ఈ ఆరు నెలల్లో నిర్ధారించుకున్న తర్వాత తిరుపతి నుంచి మరో 224 బ్యాటరీ బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించుకుంది.





- పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా విద్యుత్ బస్సులు
- ప్రమాదాలకు దూరంగా అత్యాధునిక పరికరాలు
- శ్రీవారి భక్తుల కోసం వంద బస్సులు
- తిరుపతి నుంచి మరో 224 విద్యుత్ బస్సులు నడిపేందుకు చర్యలు
- రాష్ట్రంలో తొలి విద్యుత్ బస్సు డిపోగా అలిపిరి

ఏపీ నెట్‌వర్క్

బ్యాటరీతో నడిచే బస్సు ఖరీదు ఒక్కోటి రూ.2 కోట్లకు పైమాటే. ఒకేసారి పెద్దమొత్తంలో బస్సుల కొనుగోలుకు ఆర్టీసీకి ఆర్థిక స్థోమత లేకపోవడంతో ప్రైవేటు భాగస్వామ్యంతో వీటిని ప్రవేశ పెడుతోంది. ప్రస్తుతం 12 ఏళ్లపాటు వంద బస్సులు నడిపేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇప్పటికే 95 బస్సులు తిరుపతికి చేరుకున్నాయి. వీటిలో 50 తిరుమలకు, మరో 14 రేణిగుంట విమానాశ్రయానికి నడుస్తున్నాయి. మిగిలిన 31 బస్సులు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఉన్నాయి. మరో ఐదు బస్సులు రావాల్సి ఉంది. ఒక్కో విద్యుత్ బస్సు ద్వారా కి.మీకు రూ.90 ఆదాయం వస్తుంది. అందులో రూ.58 ప్రైవేటు ఆపరేటర్‌కు చెల్లిస్తారు. మిగిలిన రూ.32 ఆర్టీసీకి చెందుతుంది. బస్సు డ్రైవర్ జీతభత్యాలను ప్రైవేటు ఆపరేటర్ భరిస్తారు. కండక్టర్లు, లోడింగ్ కంట్రోలర్లు, చార్జింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది వేతనాలతో పాటు విద్యుత్ చార్జీలను ఆర్టీసీ భరించాల్సి ఉంటుంది. నిర్వహణ, చార్జింగ్ పాయింట్ల ఏర్పాటు, రిపేర్లు తదితరాలు ప్రైవేటు ఆపరేటర్లదే బాధ్యత. 12 ఏళ్ల తర్వాత కొత్త సర్వీసులు ఏర్పాటు చేయాలి. మూడేళ్లకు ఒకసారి బ్యాటరీలు మార్పు చేయాల్సి ఉంది. ప్రస్తుతం 50 సర్వీసులు ఇప్పటివరకు 3.5 లక్షల కిలోమీటర్లు తిప్పారు.



చార్జీలో తేడా..

సాధారణ బస్సులకు, ఏసీ విద్యుత్ బస్సులకు చార్జి విషయంలో కేవలం రూ.30 మాత్రమే తేడా ఉండడంతో అంతా విద్యుత్ బస్సులో ప్రయాణించేందుకే ఆసక్తి చూపుతున్నారు. 36 సీట్లతో ఉన్న విద్యుత్ బస్సులో మెరుగైన సౌకర్యాలు ఉండడంతో ప్రయాణికులు తొలి ప్రాధాన్యత విద్యుత్ బస్సులకే ఇస్తున్నారు. విద్యుత్ బస్సులు నడిపేందుకు 120 మంది డ్రైవర్లను ఎంపిక చేసి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం 70 మంది డ్రైవర్లు పని చేస్తున్నారు. సాధారణ బస్సులతో పోలిస్తే విద్యుత్ బస్సు నడపడం సులభంగా ఉందని డ్రైవర్లు చెబుతున్నారు.

శ్రీవారి పాదాల చెంతనే తొలి విద్యుత్ బస్‌స్టాండ్

రాష్ట్రంలో తొలి విద్యుత్ బస్టాండ్‌ను వెంకన్న పాదాల చెంత అలిపిరిలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని డిపో మేనేజర్ హరిబాబు తెలిపారు. వారం క్రితం మరో 224 బస్సులను మంజూరు చేశారని ఆయన చెప్పారు. టెండర్ల ప్రక్రియ ముగిసిన వెంటనే ఆపరేటర్లను ఎంపిక చేస్తారని, కొత్తగా వచ్చే బస్సులను చుట్టుపక్కల ఉన్న పుణ్యక్షేత్రాలను కలిపేలా నడిపేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు తిరుపతి నుంచి బెంగుళూరు, చెన్నై, విజయవాడ, విశాఖపట్టణం మధ్య సైతం నడిపేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త బస్సులను తిరుపతి మంగళం డిపో కేంద్రంగా ఆపరేట్ చేస్తారని ఆయన చెప్పారు.

ప్రత్యేకంగా చార్జింగ్ పాయింట్లు



విద్యుత్ బస్సుల్లో ఉపయోగించే బ్యాటరీల చార్జింగ్ కోసం అలిపిరి డిపోలో 45, తిరుపతి బస్‌స్టాండ్‌లో 10 చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు. మరో 60 చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. వీటిలో సగం ఫాస్ట్ చార్జింగ్ పాయింట్లు ఉన్నాయి. ఫాస్ట్ చార్జింగ్ పాయింట్ల ద్వారా కేవలం 1.20 గంటల సమయంలోనే పూర్తిగా చార్జింగ్ అవుతుంది. సాధారణ చార్జింగ్ పాయింట్ల ద్వారా అయితే 3.20 గంటల సమయం పడుతుంది. ఒక బస్సులో ఉపయోగించే బ్యాటరీలు పూర్తిగా చార్జింగ్ చేస్తే 180 కి.మీ. ప్రయాణం చేయవచ్చు. ఒక బ్యాటరీ సుమారు మూడేళ్ల వరకు పనిచేస్తుంది. ఆ తర్వాత బ్యాటరీ మార్చాల్సి ఉంటుంది.

అత్యాధునిక టెక్నాలజీతో విద్యుత్ బస్సు





మామూలు బస్సులకు గేర్ సిస్టం ఉంటుంది. ప్రతి టర్నింగ్‌లో గేర్ మార్చుకోవాల్సి ఉంటుంది. విద్యుత్ బస్సులో గేర్లు ఉండవు. ఎంత వేగంగా వెళ్తున్నా వెంటనే కంట్రోల్ చేసే సిస్టం ప్రత్యేకం. డ్రైవింగ్‌లో లోపాలను సైతం బస్సులోని టెక్నాలజీ గుర్తించి హెచ్చరికలు చేస్తుంది. బస్సు చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ డ్రైవర్ సులభంగా గమనించేలా మిర్రర్స్, కెమెరాలు ఉంటాయి. అసలు శబ్దమే లేని మోటారు, సౌకర్యవంతమైన సీట్లు, కుదుపులు లేని ఎయిర్‌కండిషన్డ్ వాతావరణంలో ప్రయాణం ప్రజలకు మంచి అనుభూతినిస్తోంది.

కాలుష్య నివారణకు విద్యుత్ బస్సులు



శబ్ద, వాయు కాలుష్య నివారణ కోసం ప్రభుత్వం విద్యుత్ బస్సులను ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతి–తిరుమలకు ఎంపిక చేసింది. ఆ మేరకు అలిపిరి డిపో నుంచి ఆపరేట్ చేస్తున్నాం. అదనంగా మరో 224 విద్యుత్ బస్సులు రానున్నాయి. వాటిని మంగళం డిపోతో పాటు జిల్లాలో అవసరం అయిన చోట నుంచి ఆపరేట్ చేస్తాం. తిరుమల కొండతో పాటు రేణిగుంట ఎయిర్‌పోర్ట్‌కు, మదనపల్లి, నెల్లూరు, కడపకు తిరుపతి నుంచి సర్వీసులు ఏర్పాటు చేయనున్నాం.

–చెంగల్‌రెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి, తిరుపతి

విద్యుత్ బస్సులతో ప్రమాదాల నివారణ



తిరుమల ఘాట్‌రోడ్డులో సాధారణ బస్సులతో పోల్చుకుంటే విద్యుత్ బస్సుల డ్రైవింగ్ సులభంగా ఉంది. అత్యాధునిక టెక్నాలజీతో ఆపరేటింగ్ సిస్టమ్ ఉంది. దీంతో ప్రమాదాలను అరికట్టవచ్చునని భావిస్తున్నాం. అలిపిరి డ్రైవింగ్ స్కూల్‌లో హెవీ డ్రైవింగ్ శిక్షణ పొంది సర్టిఫికెట్ పొందిన వారికి విద్యుత్ బస్సుల్లో డ్రైవర్లుగా అవకాశం కల్పిస్తున్నారు. దీంతో పలువురికి ఉపాధి లభిస్తోంది.

–భగవాన్, డ్రైవర్

రాష్ట్రంలో వివక్ష లేని పాలన

- ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ఎజెండా
- రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- 42 మందికి కారుణ్య నియామక పత్రాలు



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. వేదికపై ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

శాంతిపురం: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వివక్షలేని పాలన సాగిస్తున్నారని రాష్ట్ర విద్యుత్, అటవీ, గనులు భూగర్భ వనరుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పారు. కుప్పం పర్యటనలో భాగంగా సొన్నేగానిపల్లిలో గురువారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ప్రజల శ్రేయస్సే ఎజెండాగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి చెప్పారు. గతంలో జన్మభూమి కమిటీలు దోచుకుతిని అర్హులకు అన్యాయం చేశాయన్నారు. ఇప్పుడు పేదరికమే కొలమానికంగా తీసుకుని ప్రతి ఒక్కరికీ పథకాలను వలంటీర్ల ద్వారా ముంగిట్లోనే అందిస్తున్నామని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చామని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40 వేలకు పైగా పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. రైతుల కోసం రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఓట్ల కోసమే పథకాలను తెచ్చిన ప్రభుత్వాలు ఉంటే ఇప్పుడు ఓటు హక్కు లేని పిల్లల కోసం సీఎం వైఎస్ జగన్ అనేక పథకాలు తెచ్చారని చెప్పారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపు మారాయన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, నాడు–నేడు లాంటి పథకాలు అమలవుతున్నాయని అన్నారు.

మోసాల బాబు

ప్రజలను, నమ్మిన వారిని మోసం చేయటం చంద్రబాబుకు తెలిసినంతగా మరెవరికీ తెలియదని మంత్రి చెప్పారు. 2014 ఎన్నికల కోసం డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే మోసం చేశారని గుర్తు చేశారు. మళ్లీ ఎన్నికలు రాగానే పసుపుకుంకుమ అంటూ రూ.10 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని చెప్పారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పకుండా నాలుగు విడతల్లో రూ.26 వేల కోట్లను డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు రుణ మాఫీగా చెల్లిస్తున్నారని అన్నారు. కుప్పం ప్రజల ఓట్లతో పదవులు పొందిన చంద్రబాబు ఇక్కడి ప్రజలకు న్యాయం చేయలేదని చెప్పారు. కుప్పం ప్రజలు ఈ తేడాను గమనించి స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు పట్టం కట్టారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కుప్పంలో ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపిస్తే మంత్రిగా చేస్తామని సీఎం మాట ఇచ్చారని గుర్తుచేశారు. సొన్నేగానిపల్లి మీదుగా తారు రోడ్డు మరమ్మతులకు చర్యలు చేపడతామని చెప్పారు.

42 మందికి కారుణ్య నియామకాలు

జిల్లా పరిషత్‌లో వివిధ హోదాల్లో పని చేస్తూ ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబీకులు 42 మందికి కారుణ్య నియామకాల ఉత్తర్వులను మంత్రి అందించారు. గతంలో జెడ్పీలో పనిచేస్తూ మృతి చెందిన వారికి జెడ్పీలోనే ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా మంత్రి చొరవతో ఇతర శాఖల్లోనూ నియామకాలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, జెడ్పీటీసీ శ్రీనివాసులు, నియోజకవర్గ పరిశీలకుడు రెడ్డెప్ప, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు పెద్దన్న, కృష్ణమూర్తి, నాగభూషణమ్మ రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా హిందూ ధర్మ ప్రచారం



కళ్యాణమండపం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తదితరులు

చిత్తూరు అగ్రికల్చర్ (పెనుమూరు): దేశవ్యాప్తంగా హిందూ ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేసేందుకు కృషి చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి వైవీ సుబ్బారెడ్డి, ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ గంగాధరనెల్లూరు నియోజకవర్గం పరిధిలో 75 ఆలయాలు మంజూరు చేశామన్నారు. పెనుమూరులో 1.2 ఎకరాల విస్తీర్ణంలో రూ.2 కోట్లతో కల్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ చేయడం సంతోషదాయకమన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

టీటీడీ సహకారంతో దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గానికి రెండు 50 పడకల ఆస్పత్రులను మంజూరు చేసినట్లు వివరించారు. అన్ని వర్గాల సంక్షేమానికి పలు పథకాలను అమలు చేస్తున్నారని ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి అన్నారు. అనంతరం టీటీడీ చైర్మన్, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా పదిమంది దివ్యాంగులు, వయోవృద్ధులకు మూడు చక్రాల మోటార్ సైకిళ్లను పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి ఖరీఫ్ సీజను యాక్షన్ ప్లాన్ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివప్రకాష్‌రాజు టీటీడీకి రూ.10 లక్షల చెక్కును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి, చిత్తూరు ఆర్డీఓ రేణుక పాల్గొన్నారు.

ఘన స్వాగతం

భూమి పూజకు విచ్చేసిన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు జెడ్పీటీసీ దొరస్వామి యాదవ్, వేల్కూరు బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యాలు

రెక్కాడితే గాని... డొక్కాడని కుటుంబాల నుంచి వచ్చి, మట్టిలో మాణిక్యాలు అని నిరూపించారు. పట్టుదలతో చదివి ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించారు. తల్లిదండ్రుల నుంచి ఒత్తిడి లేకున్నా సాధించాలన్న తపన వారిని టాపర్లుగా నిలిపింది. కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం తగ్గినా ప్రతిభకు కొదవేమీ లేదని సర్కారు కళాశాల విద్యార్థులు చాటిచెప్పారు. ఉత్తమ మార్కులు సాధించిన జాబితాల్లో అమ్మాయిలదే పైచేయిగా ఉందని అధికారులు వెల్లడించారు. కార్పొరేట్‌కు దీటుగా సర్కారు కళాశాల విద్యార్థులు ఫలితాలు సాధించారు.

- ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన సర్కారు కళాశాలల విద్యార్థులు
- కేజీబీవీల్లో 68 శాతం ఉత్తీర్ణత

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా రొంపిచెర్ల, బైరెడ్డిపల్లి, గంగవరం, గుడుపల్లె, పుంగనూరు, కుప్పం, రామకుప్పం, శాంతిపురం మండలాల్లో 8 కేజీబీవీ కళాశాలలున్నాయి. ఈ కళాశాలల్లో సీఈసీ, బైపీసీ, ఎంఈసీ, ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ, ఎంపీసీ, పీఎస్‌టీటీ కోర్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 251 మంది పరీక్షలు రాస్తే 170 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో 215 మందికి గాను 98 మంది మాత్రమే ఉత్తీర్ణులైనట్లు అధికారులు వెల్లడించారు. రెండవ సంవత్సరం ఫలితాల్లో అత్యధికంగా శాంతిపురం కళాశాలలో 97శాతం, మొదటి సంవత్సరంలో అత్యధికంగా కుప్పం కళాశాలలో 67 శాతం ఫలితాలు నమోదయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఏడు మోడల్ స్కూల్స్ ఉంటే, శాంతిపురం మోడల్ స్కూల్లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 100 శాతం ఫలితాలు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీలో 445, ద్వితీయ సంవత్సరం బైపీసీలో 956 మార్కులు సాధించారు.

వసతి గృహాల్లో ఉత్తమ ఫలితాలు

పూతలపట్టు ఎస్సీ వసతి గృహంలో హేమలత 420, పావని 398(ఎంపీసీ), చిత్తూరులోని ఎస్సీ వసతి గృహంలో ఉంటున్న వొకేషనల్ కోర్సులో స్రవంతి 443, వాసవి 433 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 51.14 ఉత్తీర్ణత సాధించారు. చిత్తూరులోని ఎస్సీ వసతి గృహంలో వొకేషనల్ కోర్సులో సరిత 979, భవాని 962, కుప్పం వసతి గృహంలో మీనాక్షి 951, పలమనేరులోని బాలుర వసతి గృహంలో అశోక్ 901, పుంగనూరులోని వసతి గృహంలో హేమంత్ కుమార్ 901 మార్కులు సాధించారు. బీసీ వసతి గృహాల్లో మొదటి సంవత్సరం 91 మంది, ద్వితీయ సంవత్సరంలో 84 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.

నాన్న కష్టం చూసి...



నేను చిత్తూరు కణ్ణన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నా. ఎంపీసీలో 863 మార్కులు సాధించగలిగాను. నాన్న ఆటో నడిపి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తల్లిదండ్రులను బాగా చూసుకోవాలన్నదే నా కోరిక.

– నాజు, కణ్ణన్ ప్రభుత్వ కళాశాల

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే



నేను ఎంపీసీ చదువుతున్నా. నా తల్లిదండ్రులు పరందామ, మునెమ్మ కూలీ పనులు చేస్తూ నన్ను కష్టపడి చదివించారు. వారి ప్రోత్సాహంతోనే నేను ఈ సారి ఎంపీసీలో 936 మార్కులు సాధించాను.

– లీలశ్రీ, కృష్ణవేణి జూనియర్ కళాశాల

ఎప్పటికప్పుడు రివిజన్



మాది శాంతిపురం మండలం. నాన్న రామకుమార్, అమ్మ శ్రావణి. కేజీబీవీలో పీఎస్‌టీటీ కోర్సు చేశాను. 937మార్కులు వచ్చాయి. ఎప్పటికప్పుడు రివిజన్ చేశాను. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం మర్చిపోలేను.

– శ్రావణి, కేజీబీవీ, శాంతిపురం

తల్లిదండ్రుల కష్టం తెలుసు



నా తండ్రి వెంకటేష్ కూలీ. నేను శాంతిపురం కేజీబీవీలో మొదటి సంవత్సరం పూర్తి చేశాను. 456 మార్కులు వచ్చాయి. మా లెక్చరర్లు చాలా బాగా బోధించారు. రెండవ సంవత్సరంలో మరిని మార్కులు సాధిస్తాను.

– వాణిశ్రీ, ఇంటర్ మొదటి సంవత్సరం

మీ ఆప్తుల అంత్యక్రియలు, నిర్యాణం సమాచారం వర్ధంతి, జయంతిల నివాళులు ప్రకటనల కోసం సంప్రదించండి.

మీ ఉన్నతికై శ్రమించిన ఆత్మీయుల జ్ఞాపకాలు, నివాళులు బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు సమాచారం తెలియజేసే అవకాశం.

సాక్షి దినపత్రికలో అంతిమయాత్ర, శ్రద్ధాంజలి, వర్ధంతి, జ్ఞాపకార్థకూడిక తదితర ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో వున్నారు.

సాక్షి డిస్కౌంట్

SAKSHI 99122 20586, 97054 44179

Mail id: tptadvtsakshi@gmail.com

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

ASHOK LEYLAND BADA-DOST HITHAISHI MOTORS
WANTED
SALES EXECUTIVES
HITHAISHI MOTORS
Renigunta Road, Near Old Cotton Mill, Tirupathi
CELL: 90320 12718
Send Resume to agmhithaishimotors@gmail.com

AVR SCHOOLS
The Right Choice for IIT, Olympiad and Medicine Andhra Pradesh
Qualified and Experienced Faculty Required for Following Posts, Principals, Vice Principals, Pre-Primary, Primary, High School Teachers P.E.Ts, Accountants, Campus Incharge, A.O. and Receptionists
Note: Candidates must bring their original certificates along with passport size photograph and necessary teaching aids in respective subject and languages.
Salary : Negotiable
INTERVIEW LOCATIONS:
PILER : Date: 30.04.2023 Timings from 9:00 A.M to 5:00 P.M
Venue : A.V.R. E.M. High School, Opp. Sai baba Temple, Old Post Office, Piler. 8498059903,8498059930
CHITTOOR : Date: 30.04.2023 Timings from 9:00 A.M to 5:00 P.M
Venue : A.V.R. E.M. High School, Beside Reliance MART, Greamspet, Chittoor. 8498059922,8498059928
KUPPAM : Date: 30.04.2023 Timings from 9:00 A.M to 5:00 P.M
Venue : A.V.R. E.M. High School, Near Palace Road, Kuppam. 8498059934, 8498059915
Toll Free No.: 8498059947 E.Mail : avrcentraloffice@gmail.com
Note: For Prinicipal Post send your Resume to mail

We are HIRING
Interview Date 30-04-2023 09.00 am to 02.00 pm
Energetic and passionate educators with fluency in english for the following Subjects are Invited to attend for an Interview.
Open Positions
Teachers for CBSE and State Board for all Subjects
Pre-Primary | Primary | Middle School | High School.
Junior College : Sr. Lecturers in Maths, Physics, Chemistry, JLs for All Subjects.
Degree College : Computers, Commerce, English Sanskrit & Management.
VENUE VIJAYAM DEGREE COLLEGE
20-49, Beside Over Bridge, Naidu Buildings, Mittoor, Chittoor. Contact : 08572 - 230145.
Send Your Cvs Mail : careersvijayam@gmail.com
VIJAYAM
STATE BOARD CBSE JUNIOR DEGREE BUSINESS SCHOOL Dr.VIIT
20-49, Beside Over Bridge, Naidu Buildings, Mittoor, Chittoor. Contact : 08572 - 230145
Website : www.vijayam.edu.in Mail : vijayam2000@yahoo.com

IIFL samasta
MEGA RECRUITMENT DRIVE
PRODUCT : SECURED & UNSECURED LOANS
JOB LOCATIONS
KADIRI KAVALI PALAMANER NELLORE MADANAPALLE NAIDUPET TIRUPATI CHITTOOR
POSITIONS
RELATIONSHIP OFFICERS, RELATIONSHIP MANAGERS, BRANCH SALES MANAGERS, BRANCH CREDIT MANAGERS,
INTERVIEW DATE - 02/05/2023
LOCATIONS : NELLORE I MADANAPALLI I CHITTOOR
CHITTOOR: IIFL Samasta Branch, Ganesh Plaza, 2nd Floor, near income tax office katamanchi, Chittoor
NELLORE: IIFL Samasta Branch, Kondayyapalem Gate, Opp: ITDA Office, Near MGB Mall, Nellore
MADANAPALLE : IIFL Samasta Branch, Opp: Karnataka Bank, GS Towers, 2nd Floor, Near Sangam Hall, Madanapalle
Please Share Resumes to pruthvi.k@iiflsamasta.com
Contact No: Mr.Pruthvi - 9866570758 & Mr.Venkat-94900 79892

NARAYANA GROUP OF SCHOOLS
WALK-IN INTERVIEW for the following positions @ CHITOOR DIST.
PRINCIPAL P.G. with B.Ed., min. 5 yrs. of exp. in CBSE or State Board Schools
VICE - PRINCIPAL P.G./Graduate with B.Ed., min. 3 yrs. of exp. in Teaching cum Administration
ACADEMIC DEAN Maths, Physics, Chemistry, Biology PG/Graduate, B.Ed. with Min. 2+ years of experience in Teaching cum Administration
HIGH SCHOOL TEACHERS Maths, Biology, Physics, Chemistry, English, Telugu, Hindi & Social Studies PG/Graduate, B.Ed. with Min. 2+ years of experience
PRIMARY TEACHERS (Female) P.G. / Graduate, B.Ed. / D.Ed., with min. 2+ years of experience
PRE-PRIMARY TEACHERS (Female) Graduate with Dip., in ECCE/NTT MTT/PPTT/D.Ed with 1+ yrs. of exp.
CO-ORDINATORS (HSC/PRIMARY/PP) - PG/Graduate, B.Ed. Willing to travel, having 2+ yrs. of exp. in Teaching cum Administration High School: Maths, Chemistry, Physics, Biology Primary: Maths, English, Social, Science. Pre-Primary: Relevant experience.
SOFT SKILLS TRAINER P.G. / Graduate in English with relevant experience
ACTIVITY TEACHERS Computer, Yoga, Karate, Dance, Music, Art & Craft, PET 1+ years of experience in Teaching
Librarian, DTP Operators, Wardens, Receptionist, Board Clerk with minimum 2 years of relevant experience
SALARY IS NEGOTIABLE
INTERVIEW PROCESS: WRITTEN TEST, DEMO CLASS, VIVA.
Walk-in on 29th, 30th April, 06th & 07th May 2023 From 9:30 am to 5:30 pm
or mail your resume to: chittoorschools.careers@narayanagroup.com
Walk-in with Original Certificates
Contact: NARAYANA OLYMPIAD SCHOOL Amaravathi Nagar, Near Customs Office, Mr Palli Road - Tirupati. Ph : 8179880893/214, 7337336437, 7337336094
NARAYANA ENGLISH MEDIUM SCHOOL, SBI Colony, Prasanth Nagar, Madanapalli. Ph: 8179880310, 8179885416, 7337336438

అభాగ్యులపై 'వాత్సల్యం'

అభాగ్యులు..అనాథలపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కరుణ చూపాయి. వారికి విద్య, వైద్యం, ఆర్థిక పరమైన అభివృద్ధికి తోడ్పాటునందించాలని తలచాయి. ఇందుకోసం మిషన్ వాత్సల్య పథకం అమలు చేశాయి. ఈ పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాయి. దీనిపై ప్రత్యేక కథనం.



పథకం పేరు :	మిషన్ వాత్సల్య
నెలకు అందజేసే మొత్తం :	రూ.4 వేలు
గత ఏడాది లబ్ధిపొందిన వారు :	404
ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఈ ఏడాది దరఖాస్తు చేసుకున్న వారు :	5500

- పకడ్బందీగా మిషన్ వాత్సల్య పథకం అమలు
- క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు
- అర్హులందరూ దరఖాస్తు చేసుకునేలా చర్యలు
- నెలకు రూ.4 వేలు చొప్పున ఏడాది మొత్తం అందజేత

చిత్తూరు కలెక్టరేట్ : అనాథలు, అభాగ్యులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలిచి భరోసానిస్తున్నాయి. జిల్లాలో 6 నుంచి 18 ఏళ్లలోపు అనాథ, అభాగ్య పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకం లబ్ధి చేకూరుస్తోంది. ఈ పథకం ద్వారా నెలకు రూ.4 వేల చొప్పున ఏడాదిపాటు ఆర్థిక సాయం అందజేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.1,400, కేంద్ర ప్రభుత్వం రూ.2,600 చొప్పున నగదును అందిస్తున్నాయి. ఓ పక్క ఉచితంగా చదువును అందిస్తూ మరోపక్క ప్రత్యేక ఆర్థిక సాయం ద్వారా అభాగ్యులైన బాలలకు ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయి. 2022 ఏప్రిల్ నుంచి ఈ పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారు. ఈ పథకం గురించి ఐసీడీఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రాతిపదికన దరఖాస్తులను స్వీకరించి, కసరత్తు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం కసరత్తు నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

దరఖాస్తుకు అర్హతలివీ..

- తల్లిదండ్రులు కోల్పోయిన, తల్లిదండ్రులు దూరమైన పిల్లలు.
- పాక్షిక అనాథలైన (తల్లి లేక తండ్రి కోల్పోయిన), విడాకులు పొందిన తల్లిదండ్రులు ఉన్న పిల్లలు.
- కుటుంబాన్ని వదిలి వేసిన, తల్లిదండ్రులు ప్రాణాంతకమైన వ్యాధి బారిన పడిన వారి పిల్లలు.
- పేదరికంతో ఇంటి పెద్దను కోల్పోయిన పిల్లలు.
- బాలల న్యాయ ఆదరణ, సంరక్షణ చట్టం 2015 ప్రకారం ఇల్లు లేని పిల్లలు
- ప్రకృతి వైపరీత్యానికి గురైన బాలలు, బాల కార్మికులు.
- అక్రమ రవాణా, దాడులకు గురైన బాలలు, బాల యాచకులు.
- బాల్యవివాహ బాధితులు, హెచ్ఐవీ బాధిత, దివ్యాంగులు తదితర పిల్లలు.
- కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 96 వేలు మించకూడదు.

సమర్పించాల్సిన ధ్రువ పత్రాలివీ..

- బాలుడు లేదా బాలిక జనన ధ్రువీకరణ పత్రం
- ఆధార్ కార్డు
- తల్లి లేదా తండ్రి లేదా సంరక్షుడి ఆధార్ కార్డు
- తల్లి లేదా తండ్రి మరణ ధ్రువీకరణ పత్రం, మరణానికి కారణం
- తల్లి లేదా తండ్రి లేదా సంరక్షుడి రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం
- కుల ధ్రువీకరణ పత్రం, బాలుడి లేదా బాలిక పాస్‌పోర్టు సైజు ఫొటో, స్టడీ సర్టిఫికెట్
- బాలుడు లేదా బాలిక వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ లేదా తల్లి లేదా తండ్రి లేదా సంరక్షకులతో కలిసిన జాయింట్ అకౌంట్.

గతేడాది రూ.1.13 కోట్లు అందజేత

మిషన్ వాత్సల్య పథకం ద్వారా గతేడాది జిల్లాలో 404 మంది పిల్లలకు నెలకు రూ.4 వేల వంతున రూ.1.13 కోట్లు ప్రభుత్వాలు అందజేశాయి. ఈ ఏడాది 5,500 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను మండల స్థాయి స్క్రూటినీ కమిటీ సభ్యులు తహసీల్దార్, ఎంపీడీఓ లేదా మున్సిపల్ కమిషనర్ ఎంఈఓ, సీడీపీఓ, సూపర్‌వైజర్ దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి నెలకు రూ.4 వేల చొప్పున 12 నెలల పాటు ఆర్థిక సాయం అందిస్తారు. గతేడాది లబ్ధిదారులను రెన్యూవల్ చేయడంతో పాటు కొత్తవారితో పాటు వారికి కూడా ఆర్థిక సాయం అందించనున్నారు.

పకడ్బందీగా కసరత్తు

"నిబంధనల మేరకు పకడ్బందీగా కసరత్తు చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో పథకంపై అవగాహన కల్పించడం జరిగింది. మిషన్ వాత్సల్య పథకాన్ని రెన్యూవల్ లబ్ధిదారులతో పాటు కొత్త వారికి అందజేయడం జరుగుతుంది. నెలకు రూ.4 వేలు చొప్పున సంవత్సరం పాటు నగదును ప్రభుత్వం అందజేస్తుంది.
– నాగశైలజ, జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ పీడీ, చిత్తూరు.



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.61,200
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,500
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.76,000
రిటైల్ వెండి గ్రాము	రూ.78

మానవత్వాన్ని చాటుకున్న మంత్రి



గాయపడిన యువకుడికి ప్రథమ చికిత్స చేయిస్తున్న మంత్రి

శాంతిపురం: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని గాయపడిన యువకుడికి ప్రథమ చికిత్స అందించి, ఆస్పత్రికి తరలించటం ద్వారా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. దండికుప్పం పంచాయతీ పర్యటన ముగించుకుని గురువారం సాయంత్రం కర్లగట్టలో మహాభారత ఉత్సవాల్లో పాల్గొనేందుకు మంత్రి బయలుదేరారు. మార్గమధ్యంలో శాంతిపురం వద్ద పాలారు నది వంతెనపై ముందు వెళ్తున్న బైకును మరో బైకు ఢీకొని ఇద్దరు గాయపడి ఉండడాన్ని గమనించిన మంత్రి తమ కాన్వాయ్‌ను నిలిపారు. ప్రమాదంలో గాయపడిన భూపతి(20)ని పరిశీలించి తనతో ఉన్న కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌తో ప్రథమ చికిత్స చేయించి ఆస్పత్రికి తరలించారు. డాక్టర్ సుధీర్‌కు చెందిన శ్రీప్రియా నర్సింగ్ హోంలో మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలని ఆదేశించారు. మంత్రి ఔదార్యాన్ని, మంచితనాన్ని చూసి బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఇళ్లు కాదు ఊళ్లు నిర్మిస్తున్నాం

నగరి : జగనన్న ప్రభుత్వం పేదలకు ఇళ్లుకాదు ఏకంగా ఊళ్లే నిర్మించి ఇస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల క్రీడా శాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. మున్సిపల్ పరిధిలోని పేదలకు నాగరాజకుప్పం మార్గంలో నిర్మించి ఇస్తున్న జగనన్న కాలనీని గురువారం మంత్రి పరిశీలించారు. నిర్మాణాల పురోగతి, పూర్తి అవడానికి పట్టే సమయం తదితర అంశాలు అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. రోజా మాట్లాడుతూ ప్రతి ఆడపడుచుకు ఒక అన్న లాగా, తండ్రి లాగా జగనన్న స్థిరాస్తిని అందజేస్తున్నారని గుర్తుచేశారు. 1297 ఇళ్లు నాగరాజకుప్పంలోనే నిర్మిస్తున్నట్లు వివరించారు. ఒక్క నగరి నియోజకవర్గంలోనే 7,995 ఇళ్లు పేదలకు నిర్మించి ఇస్తున్నామన్నారు. ఇది జనన్నకు వచ్చిన గొప్ప ఆలోచనన్నారు. గతంలో రేషన్ కార్డులు మంజూరు చేయడానికి కూడా వెనుకాడిన నాయకులు నేడు సెల్ఫీ ఛాలెంజ్‌లు విసరడం విడ్డూరంగా ఉందన్నారు. సెల్ఫీలు కాదు సేవలు ముఖ్యం అని వారు తెలుసుకోవాలని హితవుపలికారు. నేడు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలిచిపోతాయని చెప్పారు. పేదవారికి ముఖ్యమంత్రి చేస్తున్న మంచికి సెల్యూట్ చేస్తున్నానన్నారు. ప్రస్తుత పాలనలో తానూ మంత్రిగా ఉన్నందుకు గర్వపడుతున్నానన్నారు. ఆమె వెంట హౌసింగ్ ఈఈ శంకరప్ప, కౌన్సిలర్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



నాగరాజకుప్పం వద్ద జగనన్న కాలనీని పరిశీలిస్తున్న మంత్రి ఆర్కేరోజా

డైట్ ప్రిన్సిపల్‌గా డాక్టర్ శేఖర్

కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్) ప్రిన్సిపల్‌గా డాక్టర్ శేఖర్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం తిరుపతి జిల్లా ఇన్‌చార్జి డీఈవోగా ఉంటున్న డాక్టర్ శేఖర్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రెగ్యులర్ డైట్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. గతంలో డైట్ సీనియర్ అధ్యాపకులుగా ఉంటున్న ప్రభాకర్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించే వారు. ఈ క్రమంలో భాగంగా ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శేఖర్‌ను జిల్లా కామన్ పరీక్షా విభాగం(డీసీఈబీ)కార్యదర్శి కే.హేమారెడ్డి శాలువకప్పి పుష్పగుచ్ఛాన్ని అందించి ఘనంగా సన్మానించారు.



డాక్టర్ శేఖర్‌ను సన్మానిస్తున్న డీసీఈబీ కార్యదర్శి హేమారెడ్డి

శ్రీ యల్లమ్మ దేవాలయం
జౌనపల్లె గ్రామం, వి.కోట మండలం, చిత్తూరు జిల్లా
e-Procurement Tender
NIT No.COE/1550/2022-8 Dt: 18.01.2023
దేవాలయం పునః నిర్మాణము కొరకు e-procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు: కె.వెంకటరామచారి, ఆలయ ధర్మకర్త, శ్రీ యల్లమ్మ దేవాలయం.

రూ.12లక్షల మద్యం ధ్వంసం



పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేస్తున్న అధికారులు

పలమనేరు: వివిధ కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన రూ.12 లక్షలు విలువచేసే మద్యాన్ని స్థానిక డంపింగ్ యార్డులో సెబ్ అధికారులు గురువారం ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో సెబ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అయిషాబేగం, స్థానిక సెబ్ సీఐ ఎల్లయ్య పాల్గొన్నారు. మొత్తం 192 కేసులకు సంబంధించి సీజ్ చేసిన మద్యాన్ని పూర్తిగా ధ్వంసం చేసినట్టు ఆమె తెలిపారు.

పోక్సో కేసులో యువకుడి అరెస్టు

చిత్తూరు అర్బన్: మైనర్ బాలికను అపహరించి, లైంగిక దాడికి యత్నించిన యువకుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి గురువారం అరెస్టు చేశారు. సీఐ మద్దయ్య ఆచారి కథనం మేరకు, చిత్తూరుకు చెందిన బాలిక (ఇంటర్ ఫస్టియర్) ఈ నెల 15వ తేదీ నుంచి కనిపించకుండాపోయింది. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదుచేసిన పోలీసులు తొలుత మిస్సింగ్ కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. యాదమరి మండలానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మనోజ్(19) నుంచి ఈనెల 25తేదీన బాలికను విడిపించారు. ఈమెపై లైంగిక దాడికి యత్నించినట్లు గుర్తించి నిందితుడు మనోజ్‌పై పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేశారు. ఇరువారం వద్ద యువకుడిని అరెస్టు చేసి, న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, నిందితుడికి రిమాండు విధించారు.

చిత్తూరులో ఇద్దరు అదృశ్యం



గణేష్ (ఫైల్)

చిత్తూరు అర్బన్: చిత్తూరులో ఇద్దరు కనిపించడంలేదంటూ బాధితుల కుటుంబ సభ్యులు గురువారం వేర్వేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ నరసింహరాజు కథనం మేరకు.. మిట్టూరులోని బక్కర్ వీధికి చెందిన గణేష్ (24) ఎంబీఏ వరకు చదువుకుని తన బావ వద్ద ఉంటున్నాడు. ఈనెల 25న వేల్యూరులో తన బావ కృష్ణమూర్తి ఫ్యాక్టరీ వద్దకు వెళతానని చెప్పి కనిపించకుండాపోయాడు. బంధువుల ఇళ్లలో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాంబయ్యకండ్రిగకు చెందిన బాలిక ఇంటర్ చదుకుని ఇంట్లో ఉంటోంది. ఈనెల 25వ తేదీన తల్లిదండ్రులు కూలీ పనికి వెళ్లి వచ్చి చూసేసరికి బాలిక కనిపించలేదు. దీంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఘటనలపై వేర్వేరుగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కనిపించకుండాపోయిన వాళ్ల ఆచూకీ తెలిస్తే డయల్-100, ఫోన్-9440796705, 9440796707కు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.

విద్యుదాఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని వెంకటదాసరపల్లె పంచాయతీ సువ్వారపు వారిపల్లెకు చెందిన సయ్యద్‌బాషా(35) గురువారం బీఎం కొత్తూరులో ఇంటి నిర్మాణ పనుల్లో ఉన్నాడు. అదే మిద్దెపై వెళుతున్న 11కేవీ లైన్ తీగలు చేతికి తగలడంతో తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ అతన్ని కుటుంబీకులు హుటాహుటిన చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.

బ్యూటీషియన్ హత్య కేసులో ప్రియుడి అరెస్టు

- అనుమానమే హత్యకు దారితీసినట్లు స్పష్టం
- చిత్తూరులో వివరాలు వెల్లడించిన డీఎస్పీలు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలో సంచలనం రేపిన బ్యూటీషియన్ దుర్గాప్రశాంతి హత్య కేసులో ఆమె ప్రియుడు చక్రవర్తినిని పోలీసులు అరెస్టు చేశారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం దిశ డీఎస్పీ బాబుప్రసాద్, చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి మీడియాకు వివరాలను వెల్లడించారు. చిత్తూరు కొండమిట్టకు చెందిన దుర్గాప్రశాంతికి, దుబాయ్‌లో వంట మనిషిగా పనిచేస్తున్న చక్రవర్తికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా రెండేళ్ల క్రితం పరిచయమైంది. ఇది ప్రేమగా మారడంతో చక్రవర్తి ఈ ఏడాది ఫిబ్రవరి 6వ తేదీన చిత్తూరుకు బయలుదేరాడు. ఇతడ్ని చెన్నై ఎయిర్‌పోర్టులో దుర్గాప్రశాంతి వెళ్లి రిసీవ్ చేసుకుంది. భద్రాచలంలో ఉన్న తన తల్లిని కూడా చక్రవర్తి చిత్తూరుకు తీసుకొచ్చి ఇక్కడే కాపురం పెట్టాడు. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకోవాలని వీరిద్దరూ నిర్ణయించుకున్నారు. దీనికి పెద్దల నుంచి ఎలాంటి అభ్యంతరం రాలేదు. కానీ దుర్గాప్రశాంతిలో చాలా మార్పు వచ్చిందని నిందితుడు భావించాడు. ఈమె తనతో కాకుండా మరొకరితో సన్నిహితంగా ఉందంటూ చక్రవర్తి అనుమానం పెంచుకున్నాడు. ఈ విషయమై పలుమార్లు గొడవలు అయ్యాయి. పెళ్లి ప్రస్తావన వచ్చినపుడు కొద్దిగా సమయం కావాలని చెప్పడంతో చక్రవర్తి వాదనలకు దిగేవాడు. ఫోన్లు చేసి ఇబ్బందులకు గురిచేస్తుండడంతో చక్రవర్తి నంబర్‌ను మృతురాలు బ్లాక్ చేసింది. తన చాటింగ్ అన్నీ డిలీట్ చేయాలని కోరింది. ఈ నేపథ్యంలో ఈనెల 17న దుర్గాప్రశాంతి చిత్తూరు రైల్వే స్టేషన్‌లో ఉండగా అక్కడకు వెళ్లి ఆమెతో గొడవపడ్డాడు. తనకు దక్కనిది ఎవ్వరికీ దక్కకూడదని భావించిన చక్రవర్తి 18వ తేదీ మధ్యాహ్నం దుర్గాప్రశాంతి నడుపుతున్న బ్యూటీపార్లర్ వద్దకు వెళ్లాడు. తనతో పాటు తెచ్చుకున్న బ్లేడును రెండు ముక్కలు చేసి ఇద్దరం ఆత్మహత్య చేసుకుందాం రమ్మన్నాడు. ఆమె అంగీకరించలేదు. వెంటనే తన చేతిలోని బ్లేడుతో చక్రవర్తి కోసుకోవడంతో రక్తస్రావం ఎక్కువయ్యింది. దీన్నిచూసి భయపడ్డ దుర్గాప్రశాంతి బయటకు పారిపోవడానికి ప్రయత్నించింది. వెంటనే చక్రవర్తి తన మోచేతితో దుర్గాప్రశాంతి గొంతును అదిమిపట్టుకోవడంతో ఆమె కొద్ది క్షణాల్లోనే కిందపడిపోయింది. ఆపై దుర్గాప్రశాంతి చనిపోయిందని భావించి, తన శరీరంతోపాటు గొంతుకోసుకున్నాడు. కొన ఊపిరితో ఉన్న ఇతడ్ని మృతురాలి తల్లి గుర్తించి ఆస్పత్రికి తరలించడంలో సాయపడింది. చికిత్స అనంతరం కోలుకున్న చక్రవర్తిని అరెస్టు చేసి, న్యాయమూర్తి ఆదేశాలతో రిమాండుకు తరలించినట్లు డీఎస్పీలు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐలు రమేష్, వసంతకుమారి, నాగసౌజన్య, సహదేవి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

COACHING
■ Summer Crash Course అక్షర శిల్పి RKR గారిచే అత్యుత్తమ శిక్షణ, అందమైన చేతివ్రాత & Vedic Maths, మ్యాథ్స్ ఫౌండేషన్ (1st to 10th), Start from: 01.05.2023, ✆ 9177230755.

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry. 9381287629

ONE SITTING
■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com, B.Sc, BBA, B.Tech, M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

PARAMEDICAL
■ B.Sc Nursing, BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

Services

బంగారం కొనబడును
■ బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5300. సంప్ర: 9700312403, 9398394289.
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888

MARRIAGE SERVICES
వరుడు కావలెను
■ యాదవ 31/5'.4"/B.Tech/ స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగినికి తగిన వరుడు (స్టేట్ లేక సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగి) కావలెను. ✆ 799 748 6067.

Wanted

■ తిరుపతిలో కొత్తగా ప్రారంభించు ల్యాబ్ కు ల్యాబ్ టెక్నీషియన్స్-2, ఎక్స్‌రేటెక్నీషియన్స్-2, ఆఫీస్‌బాయ్స్-2, ఆయాలు-2కావలెను. ఇంటర్వ్యూ: 29th, 30th, 11A.M-2P.M, M.R.పల్లిసర్కిల్, 7013586438.
■ తిరుపతి పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 9,000 to 11,000, సంప్రదించండి: 8688561831, 8125223207.
■ ప్రముఖ డైరీ కంపెనీకి హెల్పర్స్ కావలెను: అ:7th, 10th, ఇంటర్, ఫంక్షన్ రోల్: పాలు, పెరుగు, పన్నీర్ ప్యాకింగ్ చేయుటకు, జీ:11022/- P.M, M/F, ✆ 7799777689.
■ తిరుపతి బైరాగిపట్టెడ నందు ప్రముఖ Restaurant లో Tea మాస్టర్ కావలెను మరియు బాడుగకు ఇవ్వబడును. సంప్రదించండి సెల్: 9010251116.
■ Office Staff, Accountant, Route Boys & Computer Operators Male/Female with Good Salary PF & ESI. Sri Venkateswara Galaxy Medical Distributors Pvt Ltd, 22-2-152, KarakambadiRoad, Besides SBI Building, Near Gangaram Function Hall, Tirupati, A.P, 9949760077, 98490 47477.
■ Required Collection & Tele Caller for Banking collection Male / Female. Salary + Incentive. DRA preferred. Office: Tirupathi ✆ 93464 61777
■ WANTED Sales Executives, Supervisors and Female Receptionist Intrested candidates can walk in Sri Durga Force, S.V. Auto Nagar, Renigunta Road, Tirupathi. Cell : 90599 27027.
■ ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మా సంస్థను మీ జిల్లాలో అభివృద్ధి చేయగలవారు కావలెను. Mega Group Man Power & Security. 7032610569, 7093125169.
■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుకిలెట్ కొరకు 8341871684
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP. Dr., Q: 5th - డిగ్రీ, 10-30 వేల జీతం, భోజనం ఫ్రీ, Hyd. Ph: 7995374999

■ మార్కెటింగ్ లీడర్స్, ఇన్సూరెన్స్ (MDRT) లీడర్స్& వాలంటీర్స్‌కు ప్రముఖ సంస్థలో Work from Home (ఇంటి దగ్గర) అవకాశం కలదు. ✆ 9177223100.
■ ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థలో పనిచేయుటకు రిటైర్డ్ ఎంప్లాయిస్, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, V.R.S.హౌస్ Wifes కావలెను. 9505850438, 9849464176.
■ తిరుపతిలో మా కంపెనీ నందు పనిచేయుటకు ఇంటర్ చదివిన అభ్యర్థి కావలెను. & డ్రైవర్ కావలెను. సంప్రదించండి: 9885365252, 7702474849.
■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర:: 7815811791
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90586 33520.
■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 16K-18K. విజయవాడ ఫోన్: 9640628899 / 9640648899

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ. 90/-
Contact 9705444178 951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.